క్లుప్తంగా

పళ్లాలమ్మను దర్శించుకున్న సాయిరాజ్



వానపల్లిలో సాయిరాజ్‌ను సత్కరిస్తున్న చైర్మన్ అమ్మన్న

కొత్తపేట: అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ మండలంలోని వానపల్లి గ్రామదేవత పళ్లాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. దేశ, విదేశాల్లో జరిగే పోటీల్లో పాల్గొని స్వగ్రామం అమలాపురానికి వచ్చినప్పుడు పళ్లాలమ్మను దర్శించుకోవడంలో భాగంగా సాత్విక్ తన తల్లిదండ్రులతో కలసి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ ఆసాదులు ఆశీర్వచనాలు అందజేశారు. దేవస్థానం చైర్మన్ కామిశెట్టి అమ్మన్న సాత్విక్ సాయిరాజ్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే ప్రతీ పోటీలో ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు.

నేడు ఆలయ వార్షికోత్సవం



సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఆలయం

ఆత్రేయపురం: గ్రామంలోని మల్లమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అమ్మవారి వార్షికోత్సవం పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక హోమాలు, కుంకుమ పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్యక్రమాలను ఆలయ అర్చకుడు పుల్లేటికుర్తి భాస్కరం ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అమ్మవార్ని ఐదు మంగళవారాలు క్రమం తప్పకుండా దర్శించిన వారికి సర్వసౌభాగ్యాలు సమకూరుతాయని భక్తుల విశ్వాసం. అందువల్ల శనివారం వార్షికోత్సవాన్ని దాతలు, గ్రామప్రజల సహకారంతో వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

జాబ్‌మేళాలో 29 మందికి ఉద్యోగాలు

మామిడికుదురు: వికాస సంస్థతో పాటు దీప్తి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మామిడికుదురులో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో 29 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వికాస సంస్థ ప్రతినిధులు జి.రమేష్, రాజా రమేష్, రవితేజ, విద్యా సంస్థల కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ హాజరై ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ప్రక్రియకు వివిధ ప్రాంతాల నుంచి 54 మంది డిగ్రీ విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 29 మందిని ఎంపిక చేశారు. పలు కంపెనీలకు చెందిన ఉద్యోగాలకు వీరిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు మోకా రంగారావు, వాసంశెట్టి నాగరాజు, రవికుమార్, బి.సృజన, కోడూరి వెంకటేష్, యర్రంశెట్టి విజయ్ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

రేపు యాదవ సంఘ వన సమారాధన

మలికిపురం: రాజోలు తాలూకా స్థాయి యాదవ సంఘ కార్తిక వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటల నుంచి అంతర్వేదిలో జరుగుతుందని ఆహ్వాన కమిటీ తెలిపింది. సంఘీయులు అంతా హాజరు కావాలని కమిటీ కోరింది.

ఏడు నియోజకవర్గాలకు కాంగ్రెస్ కన్వీనర్లు



కన్వీనర్లకు నియామక పత్రాలు అందిస్తున్న డీసీసీ అధ్యక్షుడు ప్రభాకరరావు

అమలాపురం టౌన్: జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నియమించిన ఏడుగురు కన్వీనర్లకు బాధ్యతలను అప్పగిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు నియామక పత్రాలను అందించారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గానికి కన్వీనర్‌గా నియమితులైన వంటెద్దు బాబి, అమాపురానికి వాకపల్లి రాంబాబు, రాజోలుకు కుడుపూడి శ్రీనివాసరావు, ముమ్మిడివరానికి గెడ్డం సురేష్ బాబు, కొత్తపేటకు పి.ఉదయ భాస్కరవర్మ, మండపేటకు గాలింక చిట్టిబాబు, రామచంద్రపురానికి సంగిత సత్యనారాయణకు నియమాక పత్రాలు అందించి బాధ్యతలు అప్పగించారు.

ప్రతిభావంతుల కోసమే ఆడుదాం ఆంధ్రా

- ఎమ్మెల్యేలు కొండేటి, రాపాక
- క్రీడాకారులకు పరికరాల పంపిణీ



మామిడికుదురులో స్పోర్ట్స్ కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యేలు వరప్రసాదరావు, చిట్టిబాబు



రాజోలులో స్పోర్ట్స్ కిట్స్ అందిస్తున్న ఎమ్మెల్యే రాపాక

మామిడికుదురు: గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు సరైన ప్రోత్సాహం లేక మరుగున పడిపోతున్నారని అటువంటి వారిని ప్రోత్సహించాలన్న సంకల్పంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని రాజోలు, పి.గన్నవరం ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా సచివాలయాలకు మంజూరైన కిట్లను ఎమ్మెల్యేలు ఉద్యోగులకు అందజేశారు. ఎంతోమంది నిపుణులైన క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారని చెప్పారు. అటువంటి క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైందన్నారు. అటువంటి క్రీడాకారులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందని చెప్పారు. ఔత్సాహికులు ఉత్సాహంగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమ వనజకుమారి, జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు, సర్పంచ్ గొస్ మొహిద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్, తాటిపాక ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజారమణి, పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము, బొలిశెట్టి భగవాన్, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, అధికారులు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

రాజోలు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలతో గ్రామాల్లో యువతకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రూపొందించారన్నారు. గ్రామస్థాయిలో స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసి ఐదు రకాల క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, ఎంపీడీఓ ఎస్.బాలాజీ, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, ఏఎంసీ మాజీ చైర్మన్ గెద్దాడ సత్యనారాయణ, నాయకులు మట్టా ఏడుకొండలు, కడియం పూర్ణచంద్రరావు, కంచి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం మలికిపురం ఎంపీపీ కార్యాలయం వద్ద ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే రాపాక పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడిచర్ల వెంకట సత్యవాణి, జెడ్పీటీసీ బల్ల ప్రసన్నకుమారి, నెడ్ క్యాప్ చైర్మన్ పాటి శివకుమార్, గెడ్డం తులసీ భాస్కరరావు, కార్యదర్శి బొంతు శ్రీహరి, సుంకర బాబ్జి, ఎంఈఓ విజయశ్రీ, ఎంపీడీఓ ముత్యం వీరా స్వామినాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలమూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు అన్నారు. పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈ క్రీడా పరికరాల పంపిణీ కార్యక్రమానికి ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ అధ్యక్షత వహించారు. ఈనెల 15 నుంచి 2024 జనవరి 26 వరకూ నిర్వహించే ఈ ఆటల పోటీలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. కార్యదర్శులు కె.సంజీవ్‌రెడ్డి, సీహెచ్ వీరమాత, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ జేఈగా పోశమ్మ



ఆలమూరు: ఆర్‌డబ్ల్యూఎస్ జేఈగా ఎం.పోశమ్మ పునర్నియామకం జరిగింది. ఈ మేరకు ఆమె శుక్రవారం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈగా బాధ్యతలు స్వీకరించారు. గత ఆగస్టు నెలలో రాజమహేంద్రవరం డీఆర్‌ఈ కార్యాలయం అధికారిగా డిప్యుటేషన్‌పై వెళ్లి ఇప్పటి వరకూ అక్కడ జేఈగా విధులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇంజినీరింగ్ శాఖలో డిప్యుటేషన్లు రద్దు చేయడంతో మళ్లీ ఆమె వెనక్కి వచ్చి జేఈగా నియమితులయ్యారు. ఇప్పటి వరకూ జేఈగా ఇంచార్జిగా వ్యవహరించిన పి.పద్మ బాధ్యతలు నుంచి వైదొలుతారు. జల్ జీవన్ మిషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని జేఈ పోశమ్మ హామీ ఇచ్చారు.

బస్ ఢీకొని యువకుడికి గాయాలు

కొత్తపేట: స్థానిక కమ్మిరెడ్డిపాలెం మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ బస్ ఢీకొని ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. దీనికి సంబంధించి ఎస్సై జ్వాలాసాగర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అంబాజీపేట మండలం చిరతపూడి కి చెందిన ఉండ్రాజవరపు శేఖర్ తన పని ముగించుకుని బైక్‌పై ఇంటికి తిరిగి వెళుతుండగా మార్గంమధ్యలో కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం మలుపులో హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో శేఖర్ తల, కాలికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యులు ప్రాథమిక వైద్యం చేసి ఉన్నత వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

పీఎంఎంఎస్‌ఏను సద్వినియోగించుకోవాలి

ఆలమూరు: మాతృత్వ, శిశు మరణాల నివారణకు, చిన్నారుల మెరుగైన ఆరోగ్య సంరక్షణను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ (పీఎంఎంఎస్‌ఏ) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.మల్లికార్జున, పి.భవానీశంకర్, డి.సువర్చలాదేవి, డి.సాయికిషోర్ అన్నారు. పీఎంఎంఎస్‌ఏ పథకంలో భాగంగా ఆయా పీహెచ్‌సీలో నిర్వహించిన పీఎంఎంఎస్‌ఏలో సుమారు 112 మంది బాలింతలు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తాం



అంబాజీపేట సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అంబాజీపేట: నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న మాచవరం, వాకలగరువు, తొండవరం గ్రామాల్లో తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది.ఎంపీటీసీలు ముత్తాబత్తుల ప్రశాంత్, వాకపల్లి దొరబాబు మా గ్రామాల్లో ఉన్న తాగునీటి సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని ఎప్పుడు సమస్య తీరుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చలమయ్యను ప్రశ్నించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇప్పటికే ప్రతి గ్రామంలో సాగు నీటి పైపు లైన్లను ఏర్పాటు చేశామన్నారు. ఇంటింటికీ కుళాయిలను ఏర్పాటు చేసి ప్రజలందరికి త్వరలో రక్షిత మంచినీటిని అందిస్తామన్నారు. మాచవరం శివారు కామయ్యకోడులో ఉన్న మంచినీటి పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నామన్నారు. ఎక్సైజ్ ఎస్సై నరసింహారావు బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహిస్తున్నామని, మండలంలో ఎక్కడ బెల్ట్ షాపులు లేవన్నారు. దీనిపై ఎంపీటీసీలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ బెల్ట్‌షాపులు ఉన్నాయని, బెల్ట్ షాపులు లేవని నిరూపించగలరా? అని ప్రశ్నించడంతో అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. ఇళ్ల పట్టాల పంపిణీలో అర్హులకు న్యాయం జరగలేదంటూ తహసీల్దార్ టి.మంగతాయారును ప్రశ్నించారు. సమావేశంలో జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీడీఓ కె.సత్యనారాయణమూర్తి, తహసీల్దార్ టి.మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తాం



అధికారులతో మాట్లాడుతున్న జేసీ నూపుర్ అజయ్

అంబాజీపేట: మిచాంగ్ తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలకు నీట ముంపునకు గురై తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నూపూర్ అజయ్ అన్నారు. ఇసుకపూడిలో జరుగుతున్న డ్రైనేజీ, పంట బోదెల పూడికతీత పనులను శుక్రవారం జేసీ పరిశీలించారు. జేసీ మాట్లాడుతూ తడిసిన ధాన్యం ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. వరి చేలల్లో ఉన్న వర్షపునీటిని బయటకు తరలించేందుకు రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు మాట్లాడుతూ ముంపు నీరు వెళ్లే డ్రైన్లలో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని జేసీని కోరారు. కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి, సర్పంచ్ తరపట్ల మోహన్‌సింగ్‌బాబురావు, ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రశాంత్, తహసీల్దార్ టి.మంగతాయారు, ఎంపీడీవో కె.సత్యనారాయణమూర్తి, ఏఓ సీహెచ్‌డీ విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. భారీ వర్షాలకు పోతవరంలో ముంపునకు గురైన వరి చేలను శుక్రవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి భరోసా కల్పించారు. ముగ్గుబట్టీ సెంటర్ వద్ద చేలలో ముంపు నీరు ఉండటంతో ఎమ్మెల్యే చిట్టిబాబు జేసీబీ ద్వారా పూడిక తీయించి, నీరు బయటకుపోయేలా మార్గం ఏర్పాటు చేయించారు. అలాగే మండలంలో జరుగుతున్న విద్యుత్ పునరుద్ధరణ పనులను చిట్టిబాబు పరిశీలించి, ఏఈ ఆనందరాజుతో మాట్లాడారు. సర్పంచ్ వడలి కొండయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు, ఎంపీటీసీ పులపర్తి రాజారావు, మోకా పెద్ద పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్



గొల్లపాలెంలో పార్టీ జెండా ఎగురవేస్తున్న చింతా రాజబాబు తదితరులు



వీవీమెరక-2 సచివాలయం పరిధిలో డోర్ టూ డోర్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

మలికిపురం: మండలంలోని గొల్లపాలెంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ చింతా రాజబాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని విధాలుగా తగిన నేత ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని అన్నారు. ఏఎంసీ ఉపాధ్యక్షుడు సుంకర బాబ్జి, ఏఎంసీ డైరెక్టర్ గండుమేను నాగలక్ష్మి, ఎంపీపీ వీరా స్వామినాయుడు, కార్యదర్శి రేకపల్లి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: మండలంలోని వీవీమెరక-2 సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) డోర్ టూ డోర్ క్యాంపెయిన్ శుక్రవారం వైఎస్సార్ సీపీ శ్రేణులు నిర్వహించారు. పార్టీ మండల ప్రెసిడెంట్ కుసుమ చంద్రశేఖర్, సర్పంచ్ ఓగూరి రత్నకుమారితో కలసి ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, విజయాలను తెలియజేశారు. వీటితో పాటు ఏపీకి జగన్ ఎందుకు అవసరం బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ నల్లి మోహన్, ఉపసర్పంచ్ చెంపాటి రామకృష్ణంరాజు, ఇంజేటి విజయ్‌కుమార్, కారుపర్తి భాస్కరరావు పాల్గొన్నారు. అలాగే సఖినేటిపల్లి పంచాయతీ వద్ద శుక్రవారం ఇన్‌చార్జ్ ఎంపీడీవో బడుగు మంగాదేవి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ బళ్ల నోబుల్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పించి, సామాజిక సాధికారతకు చిత్తశుద్ధితో సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. తొలుత పంచాయతీ వద్ద సంక్షేమ పథకాల బోర్డుతో పాటు, మొత్తం సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్య, ప్రతి పథకానికి పంపిణీ చేయబడిన మొత్తాన్ని హైలెట్ చేస్తూ డిస్‌ప్లే బోర్డును ఎంపీటీసీలు నల్లి రత్నకుమార్, కట్టా వెంకాయమ్మ ఆవిష్కరించారు. జేసీఎస్ కన్వీనర్ నల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండాగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ శుక్రవారం పెదపట్నంలంకలో జరిగింది. అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా గ్రామానికి రూ.కోట్లు అందించామని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సుందరనీడి చిన్ని, ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, పార్టీ నేతలు కొమ్ముల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం దిశగా ప్రణాళికలు

రాజోలు: సంక్షేమ రాజ్యం దిశగా రాష్ట్రాన్ని నడిపించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రణాళికలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం తాటిపాకలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం జరిగింది. సర్పంచ్ కోటిపల్లి రత్నమాల అధ్యక్షనత పంచాయతీ వద్ద సమావేశం జరిగింది. స్థానిక మార్కెట్ సెంటరులో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే రాపాక ఆవిష్కరించారు.

రిలయన్స్ క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఎంపీడీఓ వీరాస్వామినాయుడు

మలికిపురం: రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ సంస్థ ఆధ్వర్యంలో 8, 9 ,10 తరగతి విద్యార్థులకు అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో మలికిపురం మండలం విశ్వేశ్వరపురంలోని విద్యార్థులు కె.శరత్‌చంద్ర, పి.హేమంత్, కార్తిక్‌లు ప్రతిభ చూపి సుమారు పదివేల విలువైన సైకిళ్లను గెలుపొందారు. ఈ క్విజ్ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 110 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిరువురు ప్రతిభ చూపి సైకిల్స్ గెలుపొందారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ముత్యం వీరాస్వామినాయుడు, ఎంఈవో విజయశ్రీ విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీవీవీ వరప్రసాద్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రతి చూపి విజేతలుగా నిలుస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సక్కా రమేష్‌బాబు, పీడీకే ప్రసాద్, వీఆర్‌ఓ హరికృష్ణ, ఎంఈవో వైవీ సత్యనారాయణ, జి.సింహ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఆత్రేయపురం: గ్రామానికి చెందిన విద్యార్థులు క్విజ్ పోటీల్లో చక్కని ప్రతిభ కనబర్చారు. ఇటీవల అమలాపురంలో రిలయన్స్ ధీరూభాయి అంబానీ జయంతిలో భాగంగా నిర్వహించిన ఈ పోటీల్లో మట్టా లోకేష్, వేగిరౌతు దుర్గారావు ద్వితీయ స్థానం సాధించారు. నిర్వాహకులు కలెక్టర్ హిమాన్షుశుక్లా సమక్షంలో విజేతలకు ఒక జ్ఞాపిక, లెనోవా ట్యాబ్స్ బహూకరించారు. విద్యార్థులను ఎంఈవో పి.వరప్రసాదరావు, వెంకటరామరాజు తదితరులు అభినందించారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

పి.గన్నవరం: క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని పెదకందాలపాలెం నూతన జెరూషలెం ప్రార్థనా మందిరంలో రెవరెండ్ జి.దానియేలు ఆధ్వర్యంలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిట్టిబాబు క్రిస్మస్ కేకును కట్ చేసి, మాట్లాడారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చర్చి వ్యవస్థాపకులు దానియేలును ఎమ్మెల్యే అభినందించారు.

ముంపు దిగేందుకు వేగంగా చర్యలు

- ఎమ్మెల్యేతో కలసి ఆర్డీవో పరిశీలన
- ఆదుకోవాలని కోరిన రైతులు

రాజోలు: మిచాంగ్ తుపాన్ కారణంగా ముంపునకు గురైన వరి చేలు, కాలనీల్లో ముంపునీరు దిగేందుకు వేగవంతంగా చర్యలు చేపడుతున్నామని అమలాపురం ఆర్డీవో కేశవవర్ధనరెడ్డి తెలిపారు. శుక్రవారం శివకోడు-కొండేలంక పంటకాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, పూడిక తీత పనులను రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావుతో కలసి ఆర్డీవో కేశవవర్ధనరెడ్డి పరిశీలించారు. రాజోలు నుంచి విశ్వేశ్వరాయపురం వరకు పంటకాలువకు ఇరువైపులా ఉన్న వరిపొలాలు ముంపునకు గురై ముంపునీరు దిగకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆ పరిస్థితుల రీత్యా సత్వరంగా పంటకాలువ పూడిక తీత పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రాజోలు, శివకోడు, కొండేలంకలో కాలువ వెంబడి ఉన్న పలు కాలనీల్లో ముంపునీరు తొలగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ముంపునీరు దిగేందుకు ఉన్న డ్రైన్ల పూడిక తీత పనులు వేగవంతంగా చేపట్టాలని ఆర్డీవో రెవెన్యూ, పంచాయతీ అధికారులకు సూచించారు. డీఎల్డీఓ థామస్, తహసీల్దారు బీఎం ముక్తేశ్వరరావు, ఏఓ వై.మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో..

మామిడికుదురు: ముంపు సమస్య క్రమేపీ తొలగిపోతుంది. వాతావరణం కూడా సానుకూలంగా మారింది. దీంతో రైతులు శుక్రవారం కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకునే పనుల్లో బిజీ అయ్యారు. మామిడికుదురు, నగరం, పాశర్లపూడి, గెద్దాడ, పెదపట్నం, మొగలికుదురు తదితర గ్రామాల్లో కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని ఎండలో అరబెట్టారు. పుష్కలంగా ఎండ కాయడంతో తుపాను నష్టం నుంచి రైతులు క్రమేపీ కోలుకుంటున్నారు. ముంపు నీటిలో ఉన్న వరి పనలను సురక్షిత ప్రాంతాలకు చేరవేశారు. ఆరు రోజుల నుంచి ధాన్యం కళ్లాల్లోనే ఉండిపోవడం, రాశుల చుట్టూ ముంపు నీరు చేరడం వల్ల ధాన్యం మొలకలు వచ్చిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పాటు పనలపై ఉన్న కంకులతో పాటు ముంపునకు గురైన వరి పనల నుంచి కూడా మొలకలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరుతూ రైతులు శుక్రవారం మామిడికుదురు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. వీరికి టీడీపీ, జనసేన నేతలు సంఘీభావం తెలిపారు. ఎటువంటి షరతులు లేకుండా తడిసి రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు. భారీ వర్షాల వల్ల ముంపు బారిన పడిన ఈదరాడ గ్రామంలోని పంట పొలాలను అమలాపురం ఆర్డీఓ జి.కేశవ వర్ధన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మొలకలు వస్తున్న వరి కంకులను ఆర్డీఓకు స్వయంగా చూపించారు. ఆందోళన చెందవద్దని రైతుల నుంచి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

వీవీ మెరకలో..

సఖినేటిపల్లి: మండలంలోని వీవీమెరక-2 సచివాలయ పరిధిలో తుపాను కారణంగా ముంపునకు గురైన వరి చేలల్లోని ముంపు నీటిని అధికారుల పర్యవేక్షణలో మళ్లించారు. తహసీల్దారు వై.రామకుమారి, సర్పంచ్ ఓగూరి రత్నకుమారి, ఏవో పీవీ నరసింహారావు పర్యవేక్షణలో చేలకు చేరువలో చిన్నపాటి డ్రెయిన్ సౌకర్యం ఉపాధి హామీ పథకంలో ఏర్పాటు చేయించారు. ఇందుకు రైతులు తమవంతు సహకారం కూడా అందజేశారు. దీంతో వరి చేలకు మేలు చేకూరినట్టయింది.

సంక్షిప్తంగా..

పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

ఆలమూరు: గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పేందు వీలుగా ప్రతి శుక్రవారాన్ని పొడి వారం (డ్రైడే)గా పాటించి సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.మల్లికార్జున, పి.భవానీశంకర్ కోరారు. ఫ్రైడే సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆరోగ్య, ఆశ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. రుబ్బురోళ్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, వ్యర్థాలను ఇంట్లో ఉండకుండా చూడాలని మహిళలకు సూచించారు. దీనివల్ల క్రిమి, కీటకాలు దరి చేరవని, తద్వారా అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండదన్నారు.

క్షణముక్తేశ్వరునికి లక్ష బిల్వార్చన

అయినవిల్లి: మండలంలోని ముక్తేశ్వరంలో శ్రీరామునితో స్వయంగా ప్రతిష్ఠించబడిన స్వయంభూ ముక్తికాంత సమేత క్షణముక్తేశ్వర స్వామికి కార్తికమాసం సందర్భంగా దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేద పండితులు, ఆలయ ప్రధానార్చకుడు చిట్టిబాబు పర్యవేక్షణలో పలు పూజలు నిర్వహించారు. దేవస్థానం ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు, అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ గుత్తుల నాగబాబు దంపతులు పాల్గొన్నారు.

ఓఎన్జీసీ వాహనాల అడ్డగింత

అంబాజీపేట: రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసేంత వరకు ఓఎన్జీసీ వాహనాలను తిరగనిచ్చేది లేదని పసుపల్లి శివారు పెట్టావారిపేట గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. అయినవిల్లి మండలం ముడుపల్లిలో ఉన్న ఓఎన్జీసీకి వాహనాలు పెట్టావారిపేట మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయన్నారు. వీటి వల్ల రోడ్లు పాడైపోతున్నాయని గతంలో ఓఎన్జీసీ అధికారులకు తెలియజేయగా రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. నెలల గడుస్తున్నా రోడ్డు నిర్మాణంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్తులు ఓఎన్జీసీ వాహనాలను అడ్డుకున్నారు. దాంతో ఓఎన్జీసీ అధికారులు, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. రోడ్డు నిర్మాణంతో పాటు వాటర్ ట్యాంకు, ఇతర డిమాండ్లను ఐదు నెలల్లో పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

డిగ్రీ కళాశాలకు మూడు రాష్ట్రస్థాయి అవార్డులు

రావులపాలెం: ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం, కళాశాల విద్యాశాఖ రాష్ట్ర స్థాయిలో ప్రవేశపెట్టిన అవార్డుల్లో రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మూడు అవార్డులు వచ్చినట్టు ప్రిన్సిపాల్ చప్పిడి కృష్ణ శుక్రవారం తెలిపారు. అకాడమిక్ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌కు ప్రిన్సిపాల్ కృష్ణకు, బెస్ట్ అకడమిక్ పెర్ఫార్మెన్స్ అవార్డు, ఇదే కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా పనిచేయుచున్న కె.శైలజకు రాష్ట్రస్థాయి ఉత్తమ మెంటర్ అవార్డు లభించిందన్నారు. అలాగే కళాశాలలో సెకండియర్ డీఎస్సీ చదువుతున్న విద్యార్థిని ఎ.సూర్య తేజస్వినికి రాష్ట్రస్థాయిలో ఉత్తమ కమ్యూనిటీ సర్వీసెస్ అవార్డు (తాతపూడి గ్రామంలో మొక్కలు వాటి వ్యాధుల నివారణ-చికిత్స పరిశోధనకు గాను) లభించిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బీపీఎస్ రెడ్డి, సుభాషిణి, సోని, ఎన్ఎస్ఎస్ అధికారి అరుణ్ కుమార్, హరిబాబు, సిద్ధార్థ పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో వైద్య సేవలు

అంబాజీపేట: అంబాజీపేట అమ్మల ఆసుపత్రిగా పేరుగాంచిన స్త్రీల ఆసుపత్రి వ్యవస్థాపకురాలైన డాక్టర్ ఐరీన్ లీజర్ జయంతి సందర్భంగా శనివారం తక్కువకే వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ హెవార్డు రాజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 1967లో స్థాపించబడి నిర్విరామంగా, నిస్వార్థమైన సేవలు పేద ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఆసుపత్రి వ్యవస్థాపకురాలైన, పెద్దమ్మగా పిలవబడే డాక్టర్ ఐరీన్ జయంతి సందర్భంగా ఇరువురు అతి పేద రోగులను గుర్తించి, గుర్తించి తక్కువ ధరలకే హిస్టరక్టమీ, సిజేరియన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామన్నారు.